


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 158 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 13 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## నా పోటీ ఆంధ్రప్రదేశ్‌తో కాదు...
# బెంగళూరుతో పోటీపడితే మజా ఏముంటుంది?



- న్యూయార్క్, సియోల్ సిటీలతో పోటీ అన్న సీఎం
- బెంగళూరు,ముంబై, ఢిల్లీ,కోల్‌కతా,చెన్నై నగరాల తో పోటీ పడితే మజా ఏముంటుందని వ్యాఖ్య
- 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' ఎందుకు అనడం లేదన్న రేవంత్ రెడ్డి

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తాను పోటీపడేది పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లతో కాదని, న్యూయార్క్ సిటీ, సియోల్ వంటి నగరాలతోనే పోటీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా ముందుకు సాగుతున్నామన్నారు. బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఉండనే ఉండదన్నారు. ప్రస్తుతం ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందని, కాబట్టి ప్రపంచ నగరాలతో పోటీ పడాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెడితే... అభివృద్ధి చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరుల చేతుల్లో ఉన్న వాటిని లాక్కొని అదానీకి ఇవ్వాలని తమకు లేదన్నారు. అదే బీజేపీకి,కాంగ్రెస్‌కు ఉన్న తేడా అన్నారు. ఎన్నికలకు ముందు సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, వాటిని క్రమంగా అమలు చేస్తున్నామన్నారు. తాను ఏడో గ్యారెంటీగా డెమోక్రసీని తిరిగి తెస్తానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. అందుకే కేసీఆర్ మూసేసిన ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను తాను తెరిచానన్నారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా అక్కడకు వచ్చి ధర్నా చేసేందుకు అవకాశం ఇచ్చానన్నారు.

మిగతా »»3లో

## కాంగ్రెస్‌కి అవినీతిలో "పీహెచ్‌డీ" ఉంది..
# ప్రధాని మోడీ ఫైర్..



3

**ఢిల్లీ / శాసనసభ :** కాంగ్రెస్, దాని కూటమి మహావికాస్ అఘాడీ(ఎంవీఏ)పై ప్రధాని నరేంద్రమోడీ నిప్పులు చెరిగారు. మంగళవారం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అవినీతిలో కాంగ్రెస్ కూటమికి "డబుల్ పీహెచ్‌డీ" విమర్శించారు. చిమూర్‌లో జరిగిన సభకు హాజరైన మోడీ బీజేపీ మహాయుతి అభ్యర్థుల తరుపున ప్రచారం చేశారు. పనులను అడ్డుకోవడం, జాప్యం చేయడం, దారి మళ్లించడంలో కాంగ్రెస్ వాళ్లకు డబుల్ పీహెచ్‌డీ ఉందని, 2.5 ఏళ్లలో మెట్రో నుంచి వధ్వన్ పోర్టు, సమృద్ధి మహామార్గ్ వరకు ప్రతి అభివృద్ధి ప్రాజెక్టును నిలిపివేశారని అన్నారు. అఘాడీ అంటే అవినీతిలో అతిపెద్ద ఆటగాడు అని గుర్తుంచుకోండని చెప్పారు.

## మీరేం మాట్లాడుతున్నారో నేను గమనిస్తున్నా:
# ఎమ్మెల్యేలకు ట్రైనింగ్
## క్లాస్ లో చంద్రబాబు వ్యాఖ్యలు



4

- నూతన, రెండోసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు
- విలువైన సూచనలు చేసిన చంద్రబాబు
- ఎమ్మెల్యేల్లో సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని వెల్లడి

**శాసనసభ / హైదరాబాద్ :** ఏపీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, రెండోసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు నేడు బడ్జెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అసెంబ్లీ కమిటీ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు శాసనసభ్యులతో మాట్లాడారు. వారికి సభా కార్యక్రమాలపై అవగాహన కలిగించడంతో పాటు, రాజకీయ కెరీర్ పైనా విలువైన సూచనలు అందించారు.

# కలెక్టర్‌పై దాడి ఘటన...
## తీవ్రంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



3

- లగచర్లలో సభాస్థలి వద్దకు రైతులు రాకుండా అడ్డుకున్నారన్న మంత్రి
- రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ చూశారన్న మంత్రి
- దాడికి కుట్రదారులెవరో విచారణ చేస్తామన్న శ్రీధర్ బాబు

**శాసనసభ / హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. పథకం ప్రకారమే కొంతమంది రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని ఆరోపించారు. ఈరోజు ఆయన లగచర్ల ఘటనపై మీడియాతో మాట్లాడుతూ... రైతులను సభాస్థలికి రాకుండా కొంతమంది అడ్డగించారన్నారు. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లే ప్రయత్నం చేశారని, కానీ దాడి జరిగిందన్నారు.

# కలెక్టర్‌పై దాడి ఘటన...
## కీలక వ్యక్తి కోసం గాలిస్తున్నాం: ఐజీ సత్యనారాయణ

3




- 16 మందిని అరెస్ట్ చేసి, 57 మందిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడి
- మరికొంతమందిని అరెస్ట్ చేసే అవకాశముందన్న ఐజీ
- సురేశ్‌ను కీలక వ్యక్తిగా గుర్తించామన్న అధికారి
- అతని వెనుక ఎవరున్నారో అరెస్ట్ అయ్యాక తేలుతుందని వ్యాఖ్య

# ప్రజలు ఏం కోల్పోయారో
## చెప్పేందుకు నేను సిద్ధం..
## ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా..
## రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్

- రాజన్న మీద ఓట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని విమర్శించారు.
- పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది
- పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



**శాసనసభ / హైదరాబాద్ :** పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరాజేశ్వరస్వామిని కొలుస్తారని.. అలాంటి రాజన్న మీద ఓట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని విమర్శించారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది.. ప్రజలకు శాపంగా మారుతుందని తెలిపారు.

మిగతా »»3లో

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు:



# మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం

మిగతా »»3లో

- కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ

## బెదిరింపులతో
# రైతులను భయపెట్టలేరు



**శాసనసభ / హైదరాబాద్ :** అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని, బెదిరింపులతో రైతులను భయపెట్టలేరని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో సోమవారం చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో జరిగిన అరెస్టులపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అర్ధరాత్రి 300 మంది పోలీసులను పంపి రైతులను అరెస్ట్ చేస్తారా..?

మిగతా »»3లో

# రైతుల ఇష్టప్రకారమే
## భూసేకరణ జరగాలి..
## బలవంతంగా తీసుకునే
### అధికారం ప్రభుత్వానికి లేదు



మిగతా »»3లో

## పంతాలకు పోవద్దని సీఎం
## రేవంత్‌రెడ్డికి అప్పుడే చెప్పా

3లో



## చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మహిళ మృతి

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** చింతపల్లి మండలం దేవులతండాకు చెందిన వాంకుడోత్ రోజా అనే మహిళ ఆత్మహత్యాయత్నం చేయగా గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం దేవులతండా H/O ధైర్యపురి తండాకు చెందిన వాంకుడోతు హరి అతని భార్య అయిన వాంకుడోత్ రోజా, వయసు25 వారికి ఇరువురు కుమారులు సంతానం. అయితే అతని భార్య అయినా రోజాను అదే గ్రామానికి చెందిన వాంకుడోత్ కళ్యాణ్ అనువ్యక్తి మాయమాటలు చెప్పి, ప్రేమ పేరుతో ఆమెను పెళ్లి చేసుకుంటానని ఒక ఫోన్ ఇచ్చి, ఆమెను తేదీ: 26-10-2024 నాడు రాత్రి 11 గంటల ప్రాంతంలో వాంకుడోత్ కళ్యాణ్, అతని కుటుంబ సభ్యులు మరియు బంధువుల సహకారంతో కారులో తీసుకొని వరంగల్ వెళ్లారు. ఆ తర్వాత కళ్యాణ్ యొక్క కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలు నిలదీయడంతో, తేదీ: 28-10-2024 నాడు వారిద్దరిని తీసుకొని రాగా, గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకుని, తన భార్యను కాపురానికి తీసుకుపోగా, వాంకుడోత్ కళ్యాణ్, అతని తల్లిదండ్రులైన వాంకుడోత్ వెంకటి, శారద వారి బంధువులు కలిసి అతని భార్య అయినా రోజాను సూటిపోటి మాటలతో అవమానపరచడంతో మనస్థాపానికి గురై తేదీ: 30 వ తేదీ నాడు సాయంత్రం అందాజా 5 గంటల ప్రాంతంలో అతని ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చున్నితో ఉరి వేసుకోగా, అతని తల్లి, చుట్టుపక్కల వారు గమనించి, ఆమెను కిందికి దించి, చికిత్సకోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోపోగా, అక్కడి నుండి డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స గురించి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో చేర్పించినారు. ఆరోజు నుండి అక్కడ చికిత్స పొందుతూ బుధవారం అనగా 12 తేదీ నాడు అతని భార్య మరణించినదని అంతేకాక అతని భార్య మరణానికి వాంకుడోత్ కళ్యాణ్, అతని తల్లిదండ్రులు,అతనికి సహకరించిన బంధువులు కారణమని ఫిర్యాదు చేసాడు. వాంకుడోతు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.యాదయ్య తెలిపారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

### - సొసైటీ ఛైర్మెన్ మురహరి రవి, మాజీ ఛైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి.



**చెన్నారావుపేట, శాసనసభ న్యూస్ నవంబర్ 12 :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి,మాజీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి లు అన్నారు. సోమవారం నాడు అమీనాబాద్ సొసైటీ పరిధిలో ని గ్రామాలు ఎల్లాయ గూడెం, పాపయ్య పేట, తిమ్మరహేన్ పహడ్, గొల్ల భామ తండాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ ,బి గ్రేడ్ వరి ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికావొద్దనే నెపంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సొసైటీ సిబ్బది అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.



**తుర్కయంజాల్, నవంబర్ 12,(శాసన సభ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహిం చాలని తుర్క యంజాల్ మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి సూచించారు.మంగళ వారం తుర్కయంజాల్ లోని 21వ వార్డు శ్రీరామన గర్ కాలనీలో కమిషనర్ సర్వేలో పాల్గొని రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్ వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసర్వేపై ప్రజలు ఆపోహలు వీడాలని, సర్వేకు సహ కరించాలని వారు కోరారు.

## తల్లికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్..

**శాసనసభ /హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. "అధైర్యపడకండి.. నేను మీకు అండగా ఉంటా.." అని కానిస్టేబుల్ కుటుంబానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.ఏక్ పోలీసు విధానం అమలు చేయాలంటూ ఆందోళన చేసిన కానిస్టేబుళ్లలో కొందరిని డిస్మిస్ చేసిన విషయం తెలిసిందే. అందులో ఒకరైన మానకొండూర్ నియోజకవర్గం గంగిపల్లికి చెందిన బెటాలియన్ కానిస్టేబుల్ శ్రీనివాస్. తనను సర్వీస్ నుంచి తొలగించటంతో.. పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉందంటూ ఎద్దేవా చేశారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్లో నిలబెట్టి దీనిపై అడగాలని ఖర్గేను కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**దేవరకొండ నవంబర్ 12 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 420 హామీలు అలివి గాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే సరిపోదు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక ఊరుకునే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ ఏస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ డిమాండ్ చేశారు..ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గంలో రైతులకు తెలియకుండా ఫార్మసీ కంపెనీ పెడదామని ప్రజలకు తెలియకుండానే అధికారులు చేతిలో ఉన్నారని ఆ జిల్లా కలెక్టర్ అధికారులను పంపితే అక్కడ ఏం జరిగిందో తెలుసు కదా ఇష్టం వచ్చినట్టు రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు మీ ఎమ్మెల్యేలు మీ ఎంపీలు ఏ నియోజకవర్గంలో ఏ ఊర్లలో తిరిగిన ప్రతి రైతు మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటారు మీరు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా మీరు రైతులను ప్రజలను మోసం చేస్తూ గ్రామాల్లో తిరగడం సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు..ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రశ్నించే ప్రజలను భయం భ్రాంతులకు గురి చేస్తారా కొడంగల్ నియోజక వర్గంలో కలెక్టర్ అధికారులకు ఏ విధంగా బుద్ధి చెబుతున్నారు రైతులు అది చూసైనా ప్రభుత్వం తీరును మార్చుకోవాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రజల జీవితాలతో రైతుల జీవితాలతో చెలగాటమాడితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

## తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శం

### - మారేపాకుల రాములు గౌడ్



**నాంపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 11 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శం అని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపాకుల రాములు గౌడ్, సుదనబోయిన శ్రీను యాదవ్, బేగరీ గిరి, అన్నారు. సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మేలు జరుగుతాయి. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేపట్టింది. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్తున్నారు. రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్ష పార్టీలు కుల గణన సర్వే పై విమర్శలు విమర్శిస్తున్నారని మండి పడ్డారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తారని అన్నారు. ఐటీఐ, డిగ్రీ కళాశాల, బస్ స్టేషన్, నాంపల్లి మున్సిపాలిటీ, మండలానికి ఇరువైపులా నాలుగు వరుసల రోడ్డు, రెసిడెన్షియల్ కళాశాల, ఏర్పాటు చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు మహాలక్ష్మి, ద్వారా దగ్గరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మట్టిపల్లి యాదయ్య, మల్లెపల్లి సుధాకర్ రెడ్డి, బూదునూరు వెంకటరెడ్డి, జడ బిక్షమయ్య, రెడ్డి మాల రాములు, జిల్లా బోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు అక్కడికక్కడే మహిళ దుర్మరణం,బాలుడికి తీవ్ర గాయాలు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** రోడ్డు పక్కన నిలిపిన బైక్ ని అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టగా మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆమె కుమారునికి తీవ్ర గాయాలైన సంఘటన ఇబ్రహీంపట్నం పరిధిలోని మంగళపల్లి చౌరస్తా వద్ద చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం11వ తేదీ సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇబ్రహీంపట్నం మంగల్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుందని, వివరాల్లోకి వెళితే పోలేపాక సాయిలు తండ్రి ఇద్దయ్య 36 అనే వ్యక్తి నందిహిల్స్ బి ఎన్ రెడ్డి నుండి తన భార్య, కుమారుడు ఇబ్రహీంపట్నం వైపు తన స్ప్లెండర్ బైక్‌పై రిజిస్ట్రేషన్ నంబర్ టి ఎస్ 07జిఏ 6534. తన బంధువుల కురిమిద్ద గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో మంగల్‌పల్లి ఎక్స్ రోడ్డుకు చేరుకోగానే, కళ్లద్దాలు కొనేందుకు రోడ్డుకు ఎడమవైపున సాయిలు బైక్‌ను ఆపాడు. ఇంతలో రిజిస్ట్రేషన్ నంబర్ టీఎస్ ఎఫ్ఎల్ 2407 సుజుకీ సెలెరియో కారు ఇబ్రహీంపట్నం వైపు వెళుతోంది. డ్రైవర్ ఎం. సుధాకర్ 47 నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి పిర్యాదుదారుని బైక్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో అతని భార్య పోలెపాక రాములమ్మ (35) అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడు పోలేపాక అరుణ్ కుమార్ 14 కు తీవ్ర గాయాలయ్యాయి. భర్త సాయిలు ఫిర్యాదు మేరకు కారును స్వాధీనం చేసుకుని, డ్రైవర్ సుధాకర్ అదుపులోకి తీసుకుని,ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. తీవ్ర గాయాలైన పోలెపాక అరుణ్ కుమార్ ను మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం రాములమ్మ మృతదేహాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది రెడ్డి సుదర్శన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు



**నర్సంపేట, శాసనసభ న్యూస్ నవంబర్ 12 :** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన కన్ను గాయపడగా ఇటీవలే తన కంటికి శస్త్ర చికిత్స జరగగా నేడు వారి స్వగ్రామమైన నల్లబెల్లి ఆయన స్వగృహానికి చెన్నారావుపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కోవడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందదర్, మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, మండల నాయకులు సాదు నర్సింగరావు, కడగండ్ల యాకయ్య, బోడ రవి, గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన ట్విస్ట్.. మరికొందరు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు..!




**శాసనసభ/ హైదరాబాద్ :** సంచలనం రేపిన ఫోన్ టాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు రావడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.చార్జిషీటు దాఖలు చేసినా నాలుగు నెలల తర్వాత ఈ కేసులో పొలిటికల్ లీడర్లను పోలీసులు టచ్ చేశారు. అయితే ఎమ్మెల్యేలకు ఫోన్ టైపింగ్ కేసుతో ఉన్న సంబంధాలపై సర్వత్ర చర్చ జరుగుతుంది. ఇప్పటివరకు ఈ కేసులో పోలీస్ అధికారులను మాత్రమే అరెస్టు చేశారు. మరో ఇద్దరు విదేశాల్లో తలదాచుకున్నారు. ఆ ఇద్దరిలో ఒకరు పోలీసుల ముందుకు వచ్చి సహకరిస్తేనే ఇందులో రాజకీయ నాయకుల పేర్లు బయటపడే అవకాశం ఉంది. అప్పుడే రాజకీయ నేతలను పోలీసులు విచారణకు పిలుస్తారు అని ముందు నుండి నడుస్తున్న వాదన. కానీ అనుహ్యంగా ఆ ఇద్దరు విదేశాల్లోనే ఉన్నప్పటికీ పోలీసులు పొలిటికల్ లీడర్లకు నోటీసులు ఇవ్వడం ఇప్పుడూ సంచలనంగా మారింది.అయితే ఫోన్ టాపింగ్ కేసులో అప్పటి ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. నవంబర్ రెండో వారంలో తమ ఎదుట విచారణకు హాజరు కావాల్సిందిగా ఆ నోటీసులో పేర్కొన్నారు. ఇప్పటికే నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమూర్తి లింగయ్య తోపాటు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు ఈ నోటీసులు జారీ చేశారు. అయితే టాపింగ్ కేసు విచారణ సందర్భంగా అప్పటి ప్రతిపక్షాలకు సంబంధించిన డబ్బును సీజ్ చేసే విషయంలో ఇప్పుడు అరెస్టు అయిన పోలీసుల పాత్ర ఉంది. వీటితోపాటు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీస్ వాహనాల్లో డబ్బులు సైతం వెళ్ళినట్లు చార్జిషీట్లోనూ దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు.అయితే ఇప్పుడు నోటీసులు అందుకున్న మాజీ ఎమ్మెల్యేలే పోలీసుల సహాయంతో డబ్బుల సంచులను ఎన్నికలకు తరలించినట్టు పోలీసులకు ఆధారాలు లభించాయి. దీంతో వీరి స్టేట్‌మెంట్ రికార్డ్ తోపాటు వీరి పాత్ర పైనా పోలీసులు విచారించాల్సిన ఉంది. అందులో భాగంగానే వీరికి నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. నవంబర్ 14వ తేదీన చిరుమూర్తి లింగయ్య జూబ్లీహిల్స్ ఏసీపీ ముందు విచారణకు హాజరుకానున్నారు.కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పలువురు ప్రతిపక్ష నేతలతో పాటు సెలబ్రిటీలు, బిల్డర్లు, వ్యాపారవేత్తల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు గుర్తించిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్నలపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోగా.. ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ప్రస్తుతం జైల్లో ఉన్నారు.

## నేతన్నలు అధైర్యపడవద్దు.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది



**శాసనసభ / హైదరాబాద్ :** కరీంనగర్ కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు హాజరయ్యా రు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, కేటీఆర్ సిరిసిల్ల నేతన్న ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయనను రాజీనామా చేయాలని మేము కోరలేదని, సిరిసిల్లలో దంపతుల అత్మహత్యకి భీమండిలో చేసిన అప్పులతో పాటు ఇల్లు కట్టుకోవడం వల్ల జరిగిన అప్పులు కారణమని మా దృష్టికి వచ్చిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. నేతన్నలు అధైర్యపడవద్దు, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, కేటీఆర్ ఎమ్మెల్యే గా, నేనుఎంపిగా ఉన్న సమయంలో చేనేత సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసామన్నారు. వికారాబాద్ కలెక్టర్ పై దాడి చేయడం బాధకరమని, కావాలని కలెక్టర్ ని తప్పుత్రోవ పట్టించి దాడి చేసారన్నారు. కలెక్టర్ పై దాడి చేయ్యడం ప్రజాస్వామ్యమా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో, న్యాయవ్యవస్థ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించునట్లు ఉందని ఆయన విమర్శించారు. సర్వేకి వచ్చిన అధికారులకి సమాచార సేకరణలో అడ్డంకులు సృష్టిస్తే చర్యలు తప్పవని, కావాలని బీఆర్ఎస్, బిజేపి సర్వే ని తప్పుత్రోవ పట్టిస్తున్నారన్నారు మంత్రి పొన్నం.తెలంగాణ ప్రభుత్వం ఎక్స్ రే లాగ సర్వే చేస్తుందని, సర్వేలో అభ్యంతకర అంశాలు ఉంటే చెప్పకండని, కేటీఆర్ ఢిల్లీ కి,అమెరికా కూడా పోవచ్చన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తి గల్లిలో కుస్తీ అని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ అరెస్టు విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతుందని, కేటీఆర్ ను జైలుకు పంపుతా అనడానికి నేను బండిసంజయ్ ని కాను అని, బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లని ధాన్యం కేటాయించేది లేదని, రైతుల ధాన్యం ప్రభుత్వం కొంటుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. రైతులని వేధిస్తే ఉపేక్షించం. ఢిపల్టర్లని ప్రక్కన బెట్టి రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని, కాటన్ రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు.. కేంద్ర ప్రభుత్వం కాటన్ రైతులకి ఇబ్బందులు లేకుండా కొనాలన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుందామని, బీజేపి వాళ్లు వచ్చి ధాన్యం కొనుగోలు దగ్గర నిరసన తెలిపితే, మేము జిన్నింగ్ మిల్లుల దగ్గరికి వెళ్లి నిరసన పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండన్నారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ 600 బస్సులు కొనుగోలు చేయించాలని ఆలోచన చేస్తుందని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగానే మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

## సీఎం రేవంత్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

శాసనసభ/ హైదరాబాద్ : జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తొలి టర్మ్ లోనే కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్న యి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాలు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి ఇండ్ల స్థలాలకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చినందుకు తాము ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి దన్యవాదాలు తెలియజేస్తూనే, మిగతా జర్నలిస్టు సొసైటీలకు,సొసైటీలలో సభ్యత్వం లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని కోరారు.దాదాపు 40 ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని వారు సీఎం రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు.హైదరాబాద్ తో పాటు ఆయా జిల్లాలు, మండల కేంద్రాలలో ఇంకా వేలాది మంది జర్నలిస్టులు ఇండస్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని చెప్పారు. కొందరికి హౌసింగ్ సొసైటీల్లో సభ్యత్వం ఉందనీ, మరికొందరికి లేదని అన్నారు. వీరందరి కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానం ద్వారా ఇండ్లస్థలాలు కేటాయించాలని వారు సూచించారు. జర్నలిస్టులు ఇప్పటికే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సామాజిక బాధ్యతలు(సోషల్ రెస్పాన్సిబులిటీ) నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. ఈనేపథ్యంలో మ్యానిఫెస్టో ప్రకారం తొలి టర్మ్ లోనే జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు సీఎంకు విజ్ఞప్తి చేశారు. రెండో టర్మ్ లో ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడం న్యాయం కాదని అన్నారు.ఇప్పటికే జర్నలిస్టులు ఇళ్ల స్థలాల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఇంకా ఏ మాత్రం జాప్యం జరిగినా మరింత ఆందోళన చెందుతారని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టి అర్హులైన జర్నలిస్టులందరికీ ఈ టర్మ్ లోనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్‌పై దాడి ఘటన... కీలక వ్యక్తి కోసం గాలిస్తున్నాం: ఐజీ సత్యనారాయణ

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ మీద దాడి ఘటనలో కీలక వ్యక్తి సురేశ్ అని గుర్తించామని, అతని కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారని ఐజీ సత్యనారాయణ వెల్లడించారు. కలెక్టర్ మీద దాడి ఘటన గురించి ఆయన మాట్లాడుతూ... ఈ ఘటనలో 16 మందిని అరెస్ట్ చేశామని, మరో 57 మంది అదుపులో ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన విచారణ మేరకు మరికొంతమందిని అరెస్ట్ చేసే అవకాశం ఉందన్నారు.ఈ ఘటనపై మూడు కేసులు నమోదు చేశామన్నారు. దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నడూ జరగలేదన్నారు. కలెక్టర్ లగచర్లకు రాగానే ఒక్కసారిగా నినాదాలు చేస్తూ దాడికి ప్రయత్నించారని తెలిపారు.ఇలాంటి ఘటనలు జరుగుతాయని ముందుగానే గుర్తించిన కలెక్టర్ గ్రామ శివారులో సభను ఏర్పాటు చేశారన్నారు. ఈ ఘటనలో బయటి వ్యక్తుల ప్రమేయాన్ని గుర్తించామన్నారు. సురేశ్‌ను అరెస్ట్ చేశాక అతని వెనుక ఎవరున్నారో తేలుతుందన్నారు. అతని కాల్ డేటాను విశ్లేషిస్తున్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్‌కి అవినీతిలో "పీహెచ్‌డీ" ఉంది.. ప్రధాని మోడీ ఫైర్..

దేశాన్ని వెనక్కి నెట్టి, బలహీన పరిచేందుకు ఏ అవకాశాన్ని కూడా కాంగ్రెస్, దాని కూటమి వదలడం లేదని దుయ్యబట్టారు. మహారాష్ట్ర భారీ మెజారిటీలో మహాయుతి కూటమి గెలుస్తుందని హాజరైన జనాలే సాక్ష్యమని చెప్పారు. మహాయుతి మహారాష్ట్రలో, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. గడ్చిరోలితో పాటు దేశవ్యాప్తంగా మావోయిజాన్ని కట్టడి చేశామని అన్నారు.జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించడానికి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. "దశాబ్దాలుగా మన జమ్మూ కాశ్మీర్ వేర్పాటువాదం, ఉగ్రవాదంలో మండిపోతోంది. మాతృభూమిని కాపాడుతూ మహారాష్ట్రకు చెందిన ఎందరో వీర జవాన్లు జమ్మూకశ్మీర్ గడ్డపై వీరమరణం పొందారు. ఇదంతా జరిగిన ఆర్టికల్ 370 ముసుగులో జరిగింది. ఈ ఆర్టికల్ మేము ఆర్టికల్ 370ని రద్దు చేసాము. కాశ్మీర్ భారతదేశం, భారత రాజ్యాంగంతో పూర్తిగా విలీనం చేయబడింది, కశ్మీర్‌లో మళ్లీ ఆర్టికల్ 370ని పాక్ కోరుకున్నట్లే తీసుకురావాలని చూస్తున్నారు" అని విమర్శించారు. ఆదివాసీలను వివిధ కులాల వారీగా విభజించి వారిని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ 'కుట్ర' పన్నుతుందని ప్రధాని హెచ్చరించారు.

## కలెక్టర్‌పై దాడి ఘటన... తీవ్రంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

ఈ దాడికి కారకులెవరో... కుట్రదారులెవరో విచారణ చేస్తామన్నారు. అసలు కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే విషయమై విచారణ జరిపిస్తామన్నారు. దాడులు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తమకు అధికారం రాలేదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. అప్రజాస్వామికంగా రౌడీయిజం, గూండాయిజం చేస్తామంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అధికారం రాలేదనే ఆక్రోశం ప్రతిపక్ష బీఆర్ఎస్‌లో కనిపిస్తోందన్నారు. అందుకే తాము ఏ సంక్షేమ కార్యక్రమం లేదా అభివృద్ధి కార్యక్రమం మొదలు పెట్టినా అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఉద్యోగ కల్పన లక్ష్యంగా తాము ముందుకు సాగుతుంటే... న్యాయపరమైన చిక్కులు తెచ్చే ప్రయత్నం కూడా చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవరోధాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తోందన్నారు

## పంతాలకు పోవద్దని సీఎం రేవంత్‌రెడ్డికి అప్పుడే చెప్పా

ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డి కి సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు.పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు."ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారు" అని డీకే అరుణ తెలిపారు.

# ఇప్పుడు ఆ ఇద్దరు అపీసర్లపైనే చర్చంత..! అక్కడామె.. ఇక్కడ ఈమె.. ఇద్దరికి ఒకే పోస్టింగ్!



శాసనసభ / హైదరాబాద్ : ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ ఆ ఇద్దరు మహిళ అఫీసర్ల గురించే..! మాములుగా ఇద్దరు వేరు వేరుగా పోస్టింగ్‌లో ఉంటేనే వార్తల్లో ఉంటారు. అలాంటిది ఇద్దరు ఒకే పోస్టింగ్‌లో ఉంటే అసలు ఆ టాపిక్ ఇంకా జనాల నోళ్లలలో కిచిడి అయిపోదు..! ఇప్పుడు అలానే ఉంది తెలుగు రాష్ట్రాల్లోని ఆ ఇద్దరు మహిళ సినియర్ ఐఏఎస్‌ల గురించి.. ఇంతకఈ ఏమైంది అనుకుంటున్నారా..! స్మితా సబర్వాల్, అమ్రపాలి కాటా ఇద్దరు డైనమిక్ అఫీసర్లు.. ఎక్కడ పని చేసినా తమదైన స్టైల్ లో మార్క్ ను చూపించుకుంటున్నారు. ఎవరి స్టైల్ లో వాళ్లు దూసుకుపోయే వాళ్లే.. తెలంగాణలో ప్రదాన పోస్టుల్లో పని చేసిన వీరిద్దరికీ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. స్మితా సబర్వాల్ 2001 ఆల్ ఇండియా సివిల్ సర్వీసేస్ అధికారి. తెలంగాణ ఏర్పడక ముందు పలు జిల్లాలలో కలెక్టర్‌గా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. మెదక్ కలెక్టర్‌గా పని చేస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఆ తర్వాత సీఎం కేసిఆర్ తన టీంలోకి తీసుకోవడం, ఏకంగా సీఎం సెక్రటరీగా సుదీర్ఘ కాలం పని చేశారు స్మితా. పదేళ్ల పాటు ఆ పోస్ట్ లోనే ఉన్నారు. అయినా ప్రజల్లో తనకంటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్ రావడంతో తనకు అంతగా ప్రాధాన్యత లేని పైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ భాద్యతలు చూస్తున్నారు. అమ్రపాలి సైతం తెలంగాణలో పనిచేశారు. **ఇప్పుడు ఆ ఇద్దరికి ఒకే పోస్టింగ్!** ఇద్దరికీ ఒకే పోస్టింగ్ ఎలా సాద్యమవుతుంది అని ఆలోచిస్తున్నారా అవును.. ఇద్దరు కూడ సోషల్ మీడియాలో, పబ్లిక్ లో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్నావాళ్లే.. ..!

# కాచిగూడ రైల్వే స్టేషన్ లో ప్రధాన్ మంత్రి భారతీయ జనౌషధి కేంద్రం...

## ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

## పాల్గొన్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, రైల్వే జీఎం : అరుణ్ కుమార్ జైన్

శాసనసభ / హైదరాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 13 రిమోట్ వీడియో లింక్ ద్వారా కాచిగూడ రైల్వే స్టేషన్‌తో సహ దేశవ్యాప్తంగా 18 ప్రదేశాలలో ప్రధాన్ మంత్రి భారతీయ జనౌషధి కేంద్రాల (పి.ఎమ్.బి.జే.కె)ను ప్రారంభిస్తారు.ఈ సందర్భంగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కూడాఈ కార్యక్రమం నిర్వహించ బడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,ఇతర ప్రముఖులు విచ్చేయనున్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే




మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ఇతర అధికారులు కూడా పాల్గొంటారు.

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు: మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ముంబైలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.

## ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను సిద్ధం.. ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్

అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్నకు మొక్కుకున్నానని తెలిపారు. ఆయనకు జ్ఞానోదయం చేయాలని వేడుకున్నానని చెప్పారు.పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు, బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిందని.. యాసంగి పంటకు అయినా రైతుబంధు ఇచ్చేలా చూడాలని దేవుణ్ని కోరుకున్నానని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డి భయం లేదు.. భక్తి లేదన్న అనుమానం కలుగుతుందని వ్యాఖ్యానించారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీశ్‌రావు అన్నారు. రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వాళ్లు పై డబ్బు ఎందుకు కట్టాలి.. ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు. పాక్షికంగానే రుణమాఫీ చేశారని అన్నారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి, దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు.కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు.. ప్రత్యేక రాష్ట్రం లేదు.. నువ్వు సీఎం అయ్యేవాడికి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చ్పెడానికి సిద్ధం.. ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాలు విసిరారు. అప్పులు, రైతుల సమస్యలు, ఆస్పత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంటు, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీశ్‌రావు తెలిపారు. కొవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని.. అశోక్ నగర్ లో నిరుద్యోగ యువతను వీపులు పగిలేలా కొట్టారని.. దళిత బంధు కోల్పోయారని.. రైతుబంధు కోల్పోయారని.. గొర్రెలు కోల్పోయారని.. చేప పిల్లలు కోల్పోయారని.. ఉద్యోగాలు కోల్పోయారని.. ప్రభుత్వ ఉద్యోగులు డీఏ కోల్పోయారని.. శాంతిభద్రతలు కోల్పోయారని.. జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని.. తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని అన్నారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయిందని తెలిపారు.కేసీఆర్ పాలనలో తెలంగాన నంబర్ వన్ ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చారని హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికైనా పగ, ప్రతీకారం మాని సీనియర్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీ అని.. కేసీఆర్ పదేళ్ల అభివృద్ధి చేస్తే.. రేవంత్ ఏడాది కాకముందే రాష్ట్రాన్ని వందేళ్ల వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం మీద, పరిపాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని.. రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు.

## మీరేం మాట్లాడుతున్నారో నేను గమనిస్తున్నా: ఎమ్మెల్యేలకు ట్రైనింగ్ క్లాస్ లో చంద్రబాబు వ్యాఖ్యలు

చంద్రబాబు వ్యాఖ్యల హైలైట్స్...

బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి... మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండి.ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలి.పబ్లిక్ గవర్నెన్స్ లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తాం.ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు... నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకం మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలి. అర్ధవంతమైన చర్చలకు సభ వేదిక కావాలి నేను 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచాను... 1980లో మంత్రి అయ్యాను. ఇప్పటికి 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను... 4 సార్లు సీఎం అయ్యాను. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుంది.

మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. చాలామంది కొత్త వ్యక్తులు ఎమ్మెల్యేలుగా వచ్చారు.టీడీపీ నుండి 61 మంది, జనసేన నుండి 15 మంది, బీజేపీ నుండి నలుగురు, వైసీపీ నుండి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు.మొత్తం 84 మంది కొత్తవారు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండో సారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు 30 మంది టీడీపీ నుంచి ఉన్నారు.

ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసెడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ లో వచ్చేవి. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చింది.ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళం సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తాం. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయి.గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించాం.మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయి.గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లం. రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోంది. ఇది మంచిది కాదు. నిరంతరం నేర్చుకోవాలి. తెలుసుకోవాలి.

మీలో ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా.శాఖల్లో ఏం జరుగుతుందో మీకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో మీకు తెలియదు.బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. అసెంబ్లీలో నాడు ఎన్టీఆర్, సుందరయ్య ఏం మాట్లాడారో ఇప్పుడు పుస్తకాల రూపంలో వస్తున్నాయి.కేంద్రం కూడా ఎంపీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ లు పెడుతోంది. మీ నాలెడ్జ్, వినూత్న ఆలోచనలను సభలో పంచుకుంటే తప్పకుండా వినియోగించుకుంటాం.కేంద్ర బడ్జెట్ లో కూడా ఏ విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే మీకు ఉపయోగపడుతుంది.పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. మీరంతా ఆదర్శవంతమైన ఎమ్మెల్యేలుగా ఉండాలి.సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు... కానీ మనకు ఉంది. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం.ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూ గమనిస్తారు.సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరు. గతంలో అదే జరిగింది.జన్-2047పై మీ అందరి అభిప్రాయాలు తెలియజేయండి. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసన సభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలి.

## నా పోటీ ఆంధ్రప్రదేశ్‌తో కాదు... బెంగళూరుతో పోటీపడితే మజా ఏముంటుంది?:

2004-2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో గుజరాత్ మోడల్ ప్రచారం కోసం కేంద్రం తరపున పూర్తి సహకారం అందించారని, అందుకే ఆరోజు సీఎంగా ఉన్న మోదీ గుజరాత్‌ను అభివృద్ధి చేసుకోగలిగారన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేస్తామని చెబుతున్నారని, మరి తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు లేకుండా ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు.సౌత్ నార్త్ ఎందుకు అనడం లేదు?మీడియా ప్రతినిధి 'నార్త్, సౌత్' అంటూ ఓ ప్రశ్న వేయగా... మీ ప్రశ్నలో వివక్ష ఉందని, 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' అని ఎందుకు అనడం లేదన్నారు. దానికి మీడియా ప్రతినిధి, ఓకే 'సౌత్ నార్త్' అని కరెక్ట్ చేసుకున్నారు. తెలంగాణ రూపాయి కేంద్రానికి ఇస్తే తమకు 40 పైసలు మాత్రమే వస్తున్నాయన్నారు. అదే బిహార్‌కు రూ.7, యూపీకి రూ.2కు పైగా పోతోందన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు వస్తున్నాయన్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఎందుకు ఉండాలని ప్రశ్నించారు.

## రైతుల ఇష్టప్రకారమే భూసేకరణ జరగాలి.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదు

భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బెదిరింపులతో రైతులను భయపెట్టలేరు

అని ప్రశ్నించారు. రైతులను తీవ్రవాదులు అనుకుంటున్నారా? ఇదేనా ప్రజాస్వామ్య పాలన.. రైతు సంక్షేమ పాలన? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషమని ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 300 మంది పోలీసులు గ్రామానికి చేరుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు.కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ (అన్నారు. రైతులపై అక్రమ కేసులు సరికాదన్నారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీకోసం భూములు సేకరించినప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
బుధవారం 13 నవంబర్ - 2024

# మెగా ట్యాగ్ వాడుకోవద్దు.. అల్లు అర్జున్‌పై చిరంజీవి కామెంట్స్

తెలుగు సినిమా పరిశ్రమలో మెగా, అల్లు ఫ్యామిలీ మధ్య విభేదాలు అత్యంత చర్చనీయాంశమైన అంశంగా మారింది. అయితే సోషల్ మీడియాలో అభిమానులు ఒకరిపై మరొకరు వాగ్బాణాలు సంధించుకొంటూ పోస్టులు ద్వారా వివాదాన్ని రేకెత్తించారు.అయితే ఈ వ్యవహారంలో మెగా హీరోలు, అల్లు అర్జున్ పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. అయితే అల్లు అర్జున్ వ్యవహారంపై చిరంజీవి సమోచితంగా స్పందించిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఆ వీడియో చిరంజీవి చెప్పిన విషయాలు, అలాగే అల్లు, మెగా కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైన అంశాల్లో గురించి వివర్లాలోకి వెళితే..గత కొద్దికాలంగా పవన్ కల్యాణ్, అల్లు అర్జున్ మధ్య స్వల్ప విభేదాలు చోటు చేసుకొన్నాయి. కొన్ని సభల్లో పవన్ కల్యాణ్ గురించి చెప్పమంటే.. నేను చెప్పను బ్రదర్ అంటూ అల్లు అర్జున్ కామెంట్ చేయడం తెలిసిందే. అయితే అప్పటి నుంచి మెగా



క్యాంపుకు స్టైలిష్ స్టార్ దూరంగా ఉంటూ వస్తున్నారు. అలా మెగా ట్యాగ్‌ను వాడుకోకుండా దూరంగా ఉంటూ వస్తున్నారు.అయితే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నంద్యాలలో పోటీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థికి అల్లు అర్జున్ మద్దతు తెలియచేయడానికి వెళ్లడంతో వారి కుటుంబాల మధ్య విభేదాలు మరింత ముదిరాయి. దాంతో మెగా హీరోలు డైరెక్టుగానే అల్లు అర్జున్ తీరుపై స్పందించారు. అవసరమైతే పరోక్షంగా తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. దాంతో ఇరు కుటుంబాల మధ్య అంతరం ఏర్పడిందనే విషయం స్పష్టమైంది.అయితే ఇటీవల ఓ సినిమా ఈవెంట్‌లో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. నాకు ఫ్యాన్స్ ఎవరూ లేరు. నా ఆర్మీని చూసే నేను యాక్టర్ అయ్యాను. నాకు నా ఆర్మీ అంటే చాలా ఇష్టం.. అయితే భోళా శంకర్ ప్రమోషన్స్‌లో భాగంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎవరికి వారు సొంతంగా ఎదగాలి. ఎప్పుడూ మా నాన్న, మా తాత అని ఈవెంట్స్‌లో మాట్లాడుతుంటే నాకు నచ్చదు. ఎవరికి వారు తమ ఇమేజ్‌ను పెంచుకోవాలి.అల్లు అర్జున్ కూడా అలా సొంతంగా ఎదిగితే నాకు హ్యాపీ అని చిరంజీవి అభిప్రాయపడ్డారు.

## కట్టప్ప జీవితంలో ఊహించని విషాదం, గుండెలు బరువెక్కించే వార్త



సత్యరాజ్ సీనియర్ కోలీవుడ్ యాక్టర్. కెరీర్ బిగినింగ్ లో హీరోగా కూడా చేశాడు. తెలుగులో ఆయనకు బాహుబలి విపరీతమైన క్రేజ్ తెచ్చిపెట్టింది.బాహుబలి, బాహుబలి 2 ఇండియా వైడ్ భారీ వసూళ్లు సాధించిన చిత్రాలుగా ఉన్నాయి. దాంతో ఇతర భాషల్లో కూడా సత్యరాజ్ ఫేమస్ అయ్యాడు. ఆయన్ని కట్టప్ప గానే ఈ దేశంలోని ఆడియన్స్ గుర్తిస్తారు. అంతగా బాహుబలి సిరీస్లో ఆయన పాత్ర ప్రాచుర్యం పొందింది.తెలుగులో స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సత్యరాజ్ వెలుగొందుతున్నారు. దశాబ్దకాలంగా ఆయనకు తిరుగులేదు. అనేక బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించారు. కామెడీ పాత్రలను కూడా ఆయన అద్భుతంగా పండిస్తారు. విలక్షణ నటుడిగా పేరున్న సత్యరాజ్ వ్యక్తిగత జీవితంలో విషాదం చోటు చేసుకుంది. ఆయన గుండెల్లో కొండంత బాధ ఉంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సత్యరాజ్ భార్య అనారోగ్యంతో బాధపడుతున్నారట. ఆమె గత నాలుగేళ్లుగా కోమాలో ఉన్నారట.ఈ విషయాన్ని సత్యరాజ్ కుమార్తె దివ్య సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. మా అమ్మగారు నాలుగేళ్లుగా కోమాలో ఉన్నారు. ఆమెకు %ూజు+% ట్యూబ్ ద్వారా ఆహారం అందిస్తున్నాము. మేము దిగ్భ్రాంతికి గురయ్యాము. ఆమె కోలుకుంటుంది అనే ఆశ మాకు ఉంది. ఏదో ఒకరోజు సాధారణ స్థితికి అమ్మ వస్తుంది. నాన్న అన్నీ తానై మమ్మల్ని చూసుకుంటున్నారు. ఆయన గొప్ప సింగిల్ పేరెంట్.. అంటూ దివ్య రాసుకొచ్చింది. దివ్య సోషల్ మీడియా పోస్ట్ వైరల్ అవుతుంది.మహేశ్వరి అనే మహిళను సత్యరాజ్ 1979లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. అబ్బాయి పేరు శిబిరాజ్, కూతురు దివ్య. శిబిరాజ్ హీరోగా సిల్వర్ స్క్రీన్ కి పరిచయం అయ్యాడు. పలు చిత్రాల్లో నటించాడు. ఇక సత్యరాజ్ తెలుగు, తమిళ భాషల్లో అధికంగా చిత్రాలు చేస్తున్నారు. ఇతర భాషల్లో కూడా ఆయన సినిమాలు చేస్తున్నారు.

## 'దేవర'.. అలా చేసి ఉంటే రూ.1000 కోట్లు వసూలు చేసేది!

'దేవర' పార్ట్ 1 సినిమాపై ప్రముఖ సినీ కథా రచయిత పరుచూరి గోపాలకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు.'పరుచూరి పాఠాలు' పేరుతో తన యూట్యూబ్ ఛానల్ వేదికగా ఆ చిత్రాన్ని విశ్లేషించారు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలై, ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోన్న 'దేవర' గురించి పరుచూరి పంచుకున్న విశేషాలు ఆయన మాటల్లోనే.."ఆర్ఆర్ఆర్' తర్వాత సోలో హీరోగా ఎన్టీఆర్ 'దేవర'ను ప్రకటించగానే ఎలాంటి కథలో నటిస్తాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. దర్శకుడు కొరటాల శివ తీసిన గత సినిమా ఇచ్చిన ఫలితాన్ని కూడా అభిమానులు పరిగణనలోకి తీసుకుంటారు. అలా అనుకోవడం అన్నిసార్లు కరెక్ట్ కాదు. మేం కూడా ఎన్నో గొప్ప విజయాలు చూశాం. అదే స్థాయిలో పరాజయాలు ఎదుర్కొన్నాం. దానికి ఎవరినీ నిందించలేం. ఈ సినిమా విషయంలో మెచ్చుకోవాల్సిన అంశాలు సినిమాటోగ్రఫీ (రత్నవేలు), సంగీతం (అనిరుధ్). మ్యూజిక్ బాగుందిగానీ ఎన్టీఆర్ స్థాయికి తగ్గట్టులేదనేది నా అభిప్రాయం. సినిమా విడుదలైన సమయంలో రచయితలతో మాట్లాడినప్పుడు.. కొందరు బాగోలేదని చెప్పారు. కొందరు యావరేజ్ అన్నారు. మరికొందరు చాలా బాగుందన్నారు. ఇలా మిశ్రమ స్పందన వచ్చినా.. సినిమా విజయవంతంగా ప్రదర్శితమవ్వాలంటే బలమైన హీరో ఉండాలి. మా చిన్న రామయ్య (ఎన్టీఆర్) అలాంటి వారిలో ఒకడు""క్లుప్తంగా ఇది సముద్రపు దొంగల కథ. అలాంటి ఓ దొంగ మంచి వాడిగా మారిన తర్వాత ఏమైంది? అన్నది కీలకం. ఈ చిన్న పాయింట్ ఆధారంగా ఎక్కువ నిడివితో సినిమాని తెరకెక్కించడం




జోక్ కాదు. పైగా ఎక్కువ సన్నివేశాల్లో సముద్రాలకు సంబంధించినవే. కొరటాల శివ (%ఖశీతీజ్ఞుశ్రీఖ ాఱఐఖ%) 'స్క్రీన్‌ప్లే మాస్టర్' అనిపించుకున్నాడు. నిజంగా జరిగిన కథే అనిపించేలా మాయ చేశాడు. ఇది ఎన్టీఆర్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోదని మొదట నేను అనుకున్నా. కానీ, 'ఇది ఎన్టీఆర్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయేలా' తీసి, విజయం అందుకోవడం మామూలు విషయం కాదు. ఇదే స్టోరీని హాలీవుడ్‌లో అయితే సూపర్ అంటారు. తండ్రి ప్రతీకారాన్ని తీర్చుకునే తనయుడి కథ అని ప్రేక్షకుడు అనుకునేలా శివ తీర్చిదిద్దాడు. కథ తెలిసినా కథనం గొప్పగా ఉంటే సినిమాలు విజయం అందుకుంటాయనడానికి ఇదొక ఉదాహరణ. ఎన్టీఆర్ నటన సహజంగా ఉంది. ట్విస్టులు బాగున్నాయి. అయితే, ఫస్టాఫ్‌లో దేవర పాత్ర ఫ్లాష్‌బ్యాక్‌ను పూర్తిగా చూపించడానికి బదులు కొంత చూపించి.. దేవర కొడుకు, హీరోయిన్‌తో అతడి రొమాంటిక్ సన్నివేశాలు, వినోదాత్మక సీన్స్‌ను పెట్టి ఉండుంటే ఈ సినిమా రూ.1000 కోట్లు దాటేసి ఉండేదని నా విశ్వాసం" అని పేర్కొన్నారు.

## మందిరగా భయపెట్టబోతున్న సన్నీలియోన్.. రిలీజ్ డేట్ ఫైనల్




జిస్మ్ 2 సినిమాతో ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై తొలిసారి సందడి చేసింది కెనడా బ్యూటీ సన్నీలియోన్ . ఆ తర్వాత హిందీతోపాటు తెలుగు, తమిళ భాషా చిత్రాల్లో నటిస్తూ తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది.తెలుగులో కరెంట్ తీగ, పీఎస్‌వీ గరుడ వేగ, జిన్నా సినిమాలతో మెప్పించింది. చాలా రోజుల తర్వాత మళ్లీ మందిర గా రాబోతుంది.సన్నీలియోన్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం మందిర. ఆర్ యువన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కొమ్మలపాటి శ్రీధర్ సమర్పణలో సాయి సుధాకర్ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, ట్రైలర్, పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. హార్రర్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రాన్ని నవంబర్ 22న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు.జావెద్ రియాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో పాపులర్ కమెడియన్ యోగిబాబు కీ రోల్ పోషించాడు. సన్నీలియోన్ అభిమానులు సినిమా చూసేందుకు రెడీగా ఉండండి మరి.



## సీక్రెట్ క్యాంప్‌లో టీమ్ఇండియా ప్రాక్టీస్.. తొలి టెస్టుకు బౌన్సీ పిచ్



స్వదేశంలో కివీస్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన టీమ్ఇండియా మరో కీలక సమరానికి సిద్ధమవుతోంది.నవంబర్ 22 నుంచి ప్రతిష్టాత్మక బోర్డర్–గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఇప్పటికే భారత జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. ఈ ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియాలో భారత్ ఒక్క ప్రాక్టీస్ మ్యాచ్ కూడా ఆడట్లేదు. భారత్ 'ఎ'తో టీమ్ఇండియా ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడాల్సింది. కానీ, కివీస్ చేతిలో టెస్టు కోల్పోయిన తర్వాత ఈ మ్యాచ్‌ను రద్దు చేశారు. ఈ సిరీస్ ఎలాగైనా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్న టీమ్ఇండియా సన్నాహాలు ప్రారంభించింది.పెర్త్‌లోని పాత టెస్ట్ వేదిక అయిన మైదానంలో భారత జట్టు సీక్రెట్ క్యాంప్ ఏర్పాటు చేసుకుని సిరీస్‌కు సన్నద్ధమవుతున్నట్లు ఆస్ట్రేలియా మీడియా తెలిపింది. ప్రాక్టీస్ సెషన్స్ పాల్గొన్నప్పుడు బయటి వ్యక్తులు ఫొటోలు, వీడియోలు తీయకుండా ఉండేందుకు నెట్స్‌తో ప్రాక్టీస్ చేస్తున్న ఏరియాను కవర్ చేశారు. సిబ్బంది మొబైల్స్‌ను వాడకుండా ఆంక్షలు విధించారు. అయినా, కొంతమంది చాటుగా భారత ఆటగాళ్లు సాధన చేస్తున్న ప్రాంతానికి వెళ్లి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ఫస్ట్ బ్యాటింగ్ సెషన్‌లో విరాట్ కోహ్లీ పాల్గొనలేదు. యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ సాధన చేశారు. వీరిద్దరూ కొన్ని పెద్ద షాట్లు ఆడగా.. జైస్వాల్ కొట్టిన ఓ షాట్‌కు బంతి పక్కనే ఉన్న రహదారిపై పడింది.పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం తొలి టెస్టుకు వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ఎప్పటిలానే సంప్రదాయ బౌన్సీ పిచ్‌ను రూపొందించినట్లు ఆప్టస్ స్టేడియం హెడ్ క్యూరేటర్ ఐజాక్ మెక్‌డొనాల్డ్ తెలిపారు. ప్రస్తుతం భారత జట్టు సాధన చేస్తున్న మైదానంలోని పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తాయి. 'ఆస్ట్రేలియాలో భారత్ హ్యాట్రిక్ సాధిస్తుంది'టీమ్ఇండియా ఈ సారి కూడా బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సాధించి ఆస్ట్రేలియాలో హ్యాట్రిక్ సాధిస్తుందని భారత మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మ ధీమా వ్యక్తం చేశాడు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో గత నాలుగు సిరీస్‌ల్లో టీమ్ఇండియా నే వరుసగా విజేతగా నిలిచింది. ఇందులో రెండు సిరీస్‌ల్లో ఆసీస్‌ను వారి సొంత గడ్డపైనే ఓడించడం విశేషం."భారత్ ఆస్ట్రేలియాలో వారిపై విజయం సాధిస్తుందని నాకు 100 శాతం నమ్మకం ఉంది. రోహిత్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియాలో హ్యాట్రిక్ సాధిస్తాం. ఇప్పటికే సొంతగడ్డపై ఆస్ట్రేలియా రెండు సార్లు ఓడింది. ఇప్పుడు ఒత్తిడి ఉండేది భారత్‌పై కాదు ఆసీస్‌పై" అని చేతన్ శర్మ వివరించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఎప్పుడూ ఫామ్ కోల్పోరని, వీరిద్దరూ ఆస్ట్రేలియాతో టెస్టుల్లో చెలరేగి ఆడతారని చేతన్ శర్మ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ దూరం? దక్షిణాఫ్రికాలో టోర్నీ!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులను పాకిస్థాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మ్యాచ్‌ల నిర్వహణకు మూడు స్టేడియాల్లో ఆధునికీకరణ పనులు చేపడుతోంది.అయితే, పాకిస్థాన్‌కు వెళ్లి టోర్నీలో ఆడేందుకు భారత జట్టు సిద్ధంగా లేదు. టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తేనే పాల్గొంటామని భారత్ ఐసీసీకి తేల్చి చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించాలని పాక్ క్రికెట్ బోర్డుని ఐసీసీ కోరింది. కానీ, ఈ ప్రతిపాదనకు పీసీబీ అంగీకరించలేదట. తమ ఆతిథ్య హక్కులను తగ్గిస్తే ఏకంగా టోర్నీని వీడాలని పాక్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య వివాదాలు పరిష్కారమయ్యే వరకు.. భారత్‌లో జరిగే మరే ఇతర ఐసీసీ ఈవెంట్లలోనూ పాల్గొనకూడదని పాక్ భావిస్తోందట. 2036 ఒలింపిక్స్ నిర్వహణకు తమ ఆసక్తిని తెలియజేస్తూ ఐఓసీ భవిష్యత్ ఆతిథ్య కమిషన్‌కు భారత్ లేఖ ఇచ్చింది. అయితే పాకిస్థాన్ ఇందుకు వ్యతిరేకంగా లాబీయింగ్ చేయాలనుకుంటుందని పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.ఒకవేళ పీసీబీ ఇలాగే మొండిగా వ్యవహరించి హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించకపోతే టోర్నీ మొత్తాన్ని సౌతాఫ్రికాలో నిర్వహించే అవకాశమున్నట్లు సమాచారం. "ప్రస్తుతం హైబ్రిడ్ మోడల్ విధానంలో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించడంపై ఎలాంటి చర్చలు జరగలేదు. మొత్తం పరిస్థితిని పీసీబీ అంచనా వేస్తోంది. తదుపరి ఏం చేయాలనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ వ్యవహారంపై పాక్ ప్రభుత్వం, బోర్డు చర్చలు జరుపుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బోర్డు పనిచేస్తుంది" అని పీసీబీ అధికారి ఒకరు తెలిపారు.'అలా జరిగితే పాక్‌కు రెండు పాయింట్లు కేటాయించాలి'హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరిగి భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటే పాక్‌కు రెండు పాయింట్లు కేటాయించాలని ఆ దేశ మాజీ క్రికెటర్ బసిత్ అలీ డిమాండ్ చేశాడు. 1996 ప్రపంచకప్‌లో భద్రతా కారణాల దృష్ట్యా వెస్టిండీస్, ఆస్ట్రేలియా తమ మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడటానికి నిరాకరించాయి. దీంతో శ్రీలంకకు నాలుగు పాయింట్లు కేటాయించిన విషయాన్ని బసిత్ అలీ గుర్తు చేశాడు. "1996 ప్రపంచకప్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా శ్రీలంకకు వెళ్లలేదు. దీంతో లంకకు నాలుగు పాయింట్లు ఇచ్చిన విషయం గుర్తుందా? భారత్, పాకిస్థాన్‌లను వేర్వేరు గ్రూప్‌లలో ఉంచడానికి ప్రయత్నిస్తే ఐసీసీ తిరస్కరిస్తుంది. పాకిస్థాన్, భారత్ ఎప్పుడూ ఒకే గ్రూప్‌లో ఉంటాయి. ఎందుకంటే డబ్బు కోసం. టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరిగితే టీమ్ఇండియా పాకిస్థాన్‌కు రాదు. కాబట్టి.. పాకిస్థాన్‌కు కూడా రెండు పాయింట్లు ఇవ్వాల్సిందే. గతంలోనూ అదే జరిగింది. ఇప్పుడు అదే చేయండి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం విషయంలో పాకిస్థాన్ కఠినంగా ఉండాలి. టోర్నీ పాక్‌లో జరిగేలా పట్టుబట్టాలి. టోర్నమెంట్‌ను వేరే దేశంలో నిర్వహిస్తే పాక్ ఆడకూడదు. అలా చేస్తే పాకిస్థాన్‌పై నిషేధం విధించాలని కొందరు అంటున్నారు. దమ్ముంటే ఆ పని చేయండి. మీకు నిద్ర కూడా పట్టదు" అని బసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు.




తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

|| బుధవారం 13 నవంబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

## బాల్యం బాలల హక్కు భవితకు గురువే దిక్కు

ఆటలాడుతూ పాటపాడుతూ
చదువుతూ ముందుకు సాగాలి
మీరు చదువుతూ ముందుకు సాగాలి ||
బాల్యం ||

చిట్టి పలుకుల బుజ్జాయి
చిన్ని నడకల చెల్లాయి
జాగు చేయక రావాలి
జగతి వెలుగులే కావాలి

బడిలో టింగున బెల్లుమోగెరా మారామూ చేయక
రావాలి
పలక బలపం చేతపట్టుకొని పరుగు పరుగునా
రావాలి
అంక్షల చూసి బెదురేలా
కాంక్షతో బడికి రావాలి ||బాల్యం ||

లేగదూడలా గంతులు వేస్తూ
లేడీ పిల్లల పరుగులు తీస్తూ సమయపాలన
పాటిస్తూ ఓనమాలు నేరుస్తూ చదువులన్ని చదవాలి
నీ భవితను నిర్మించు కోవాలి

ఆ అంటే అమ్మేరా ఆ అంటే ఆవేరా అమ్మనీకుతొలి
గురువు
అమ్మ లాలి పాటలు నానబుద్ధి మాటలు మేలవించి
చెప్పే టీచర్లు నీ కండ ఉండగా
శ్రద్ధతో బుద్ధిగా చదివినవో
అందవిశ్వాసాల అంతు చూడరా
దిగంతమే నీకు తలను
వంచురా.



రచయిత: భూతం
ముత్యాలు.
కొండాపూరం
ప్రభుత్వం పాఠశాల
ప్రధానోపాధ్యాయులు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
### కోహెడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**యాచారం శాసనసభ న్యూస్,( నవంబర్ 12) :** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కోహెడ గ్రామంలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతన్నల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. పండించిన ధాన్యం నేరుగా మార్కెట్ కు తీసుకువచ్చి విక్రహించుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందన్నారు. రైతన్నల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ధాన్యం బస్తాలు ఉచితంగా కేంద్రం దగ్గర ఇస్తారని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాం రెడ్డి, డైరెక్టర్లు సంజీవ రెడ్డి, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ రవి కుమార్, మండల వ్యవసాయధికారి, మానిటరింగ్ అధికారి గోపీనాథ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్ - III పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్.
- రంగారెడ్డిజిల్లా కలెక్టరేట్,





**శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో పోలీస్, నోడల్ అధికారులు, శాఖ అధికారులతో గ్రూప్–III పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని 18వ తేదీన ఉదయం III పేపర్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని, 9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు.పోలీస్, నోడల్ అధికారులు,చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూప్– III పరీక్షకు జిల్లాలో 56,394 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, పోలీస్ నోడల్ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ రావు తెలిపారు.ఈ సమావేశంలో నోడల్ అధికారులు రామారావు,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఇతర నోడల్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రతీక్ జైన్,ఇతర అధికారులపై

## దాడి చేసినవారికి వెంటనే శిక్షించాలి



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని,మంగళవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసిన ఇబ్రహీంపట్నం మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది.

## మూలి రాములు కుటుంబానికి ' అండగా ఉంటా మాజీ సర్పంచ్ రాజు నాయక్

### రాములు కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం



**యాచారం శాసనసభ న్యూస్,( నవంబర్ 12 ) :** ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ అన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి రాములు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతుగా రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాములు మృతి అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని తమ వంతుగా అండగా నిలుస్తామని చెప్పారు. కష్టాల్లో,ఆపదలో ఉన్నవారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు ఆపదలో కష్టాల్లో చేదోడు, వాదోడుగా ఉంటానని చెప్పారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతా వాధులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూలి రాములు కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ సంస్థాగత కమిటీలను పూర్తి చేయాలి : రమణగోని శంకర్





**చండూర్ నవంబర్ 12 (శాసనసభ న్యూస్):** స్థానిక బిజెపి కార్యాలయంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు, చండూరు పట్టణ బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ రమణగోని శంకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 15వరకు పూర్తి చేసి 15, 16, 17 తేదీలలో అన్ని బూత్ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలను పూర్తి చేసిన సందర్భంగా మున్సిపల్ అధ్యక్షున్ని మరియు వంద సభ్యత్వాలు చేసిన నాయకులను అభినందించారు. క్రియాశీల సభ్యత్వాలు తీసుకుని పటిష్టమైన బూత్ కమిటీలు, పట్టణ కమిటీలను నిర్మాణం చేసుకుని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగర వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సభ్యత్వ ప్రముఖ్ భూతరాజు శ్రీహరి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు సామ వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు చెనగాని శేఖర్, కటకం నరేష్, కారింగు విజయ్, చిట్టిప్రోలు వెంకటేశం, మంచుకొండ సాగర్, మోర్చా అధ్యక్షులు గండు శ్రీకాంత్, ఇరిగి కుమార్, రామిశెట్టి, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కోసం కృషి

## రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకోర్మ సత్తయ్య

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### యాచారం, మంతన్ గౌరెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 12):.** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర టీ స్కాబ్ వైస్ చైర్మన్ , కొత్త కురుమ సత్తయ్య అన్నారు. మంగళవారం యాచారం, మంతన్ గౌరెల్లి గ్రామాలలో యాచారం సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు దళారుల మాటలు వినకుండా , ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ధాన్యం బస్తాలు రైతులకు ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పి కృష్ణారెడ్డి, యాచారం పి ఎస్ ఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వ్యవసాయ మండల అధికారి రవినాథ్, మేనేజర్ రామకృష్ణ, నాగరాజు, సీసీ జగన్, ఏ ఈ ఓ వసంత, రమేష్, రాధమ్మ రైతులు జోగి రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-విద్యుత్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి.**

**-ఇంజాపూర్ విద్యుత్ ఏఈ రాములు**



**తుర్కయంజాల్, శాసనసభ న్యూస్ నవంబర్ 12 :** తొర్రూర్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపడుతున్నందున స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరాకు బుధవారం అంతరాయం కలుగుతుందని ఏఈ రాములు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11కెవి మునగనూర్ ఫీడర్ పరిధిలోని బ్యాంక్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రామానుజ నగర్, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్, వడ్డెరి బస్తి, ప్రగతి నగర్, శనీశ్వర టెంపుల్, అంజనాపురి, గణేష్ నగర్, శివ సాయి రామ్ నగర్ లల్లో బుధవారం ఉదయం 11:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు తోపాటు, మైనర్ మెయింటెనెన్స్ పనుల కార్యక్రమం చేపడుతున్నందున విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని సూచించారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పోలేపల్లి రాంనగర్ లో పల్లె దవఖాన, అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్.పుట్ల శ్రీనివాస్.





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ లోని పల్లెదవ ఖానా అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్. పల్లె దవాఖానలో రికార్డు లను పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు సేవలందించాలని,విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు.అంగన్వాడీ కేంద్రం లో బాలింతలు,పిల్లలకు అందుతున్న సేవల గురించి వాకబు చేశారు.గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని,క్రమం తప్పకుండా పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి అని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేస రవి,వైద్యాధికారి వంశీ కృష్ణ,సూపర్వైజర్ లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపురంగా కలిసిన చిలక మధుసూదన్ రెడ్డి రెడ్డి



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు,సిఎం ప్రజా వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం ఉదయం అతని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా త్వరలో కొహెడ ప్రాంతంలో నూతనంగా చేపట్టేబోయే మార్కెట్ నిర్మాణం డిపిఆర్ గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రఘుపతి రెడ్డి, నవరాజ్,గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో దారుణం.. తండ్రిని చంపిన కొడుకు



**చండూర్ నవంబర్ 11 (శాసనసభ న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో దారుణం మద్యం మత్తులో కన్న తండ్రిని గొడ్డలితో నరికి చంపిన కొడుకు మృతుడు కట్కూరి రామచంద్రం(65), కొడుకు కట్కూరి నరసింహ్మ (40) గత కొద్ది రోజులుగా తండ్రీ కొడుకులకు మధ్య గొడవలు జరుగుతున్నట్లు చెబుతున్న స్థానికులు సోమవారం రోజు సాయంత్ర సమయంలో తన తండ్రిని గొడ్డలి తో హత్య చేసి నేరుగా పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్టు సమాచారం.

## రెగ్యులర్ మండల విద్యుత్ అధికారిని నియమించాలి : కాసాల



**చండూర్ నవంబర్ 12 శాసనసభ న్యూస్):** గత కొంతకాలంగా చండూరు మండలానికి రెగ్యులర్ విద్యుత్ అధికారి లేకపోవడంతో మరో మండలానికి చెందిన విద్యుత్ అధికారి చండూర్ కు ఇంచార్జి బాధ్యతలు చూస్తున్నారని, మండలంలో తరచూ కరెంటు అంతరాయం ఏర్పడుతున్నందున తక్షణమే చండూరు మండలానికి రెగ్యులర్ విద్యుత్ అధికారిని నియమించాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లుకు ఎస్ ఈ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని ఇలాంటి కీలక సమయంలో రెగ్యులర్ విద్యుత్ అధికారి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని తక్షణమే రెగ్యులర్ విద్యుత్ అధికారి నియామకం చేపట్టాలని ఆయన కోరారు.

## ఎన్టీఆర్ కాలనీ నూతన భవనం ప్రారంభోత్సవం





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** మంగళవారం 12వ తేదీన ఆరుట్ల గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ భవన నిర్మాణన్ని తన సొంత నిధులతో దాత మారగొని మాసయ్య గౌడ్ 2,00,000 లక్షల రూపాయలు ఎన్టీఆర్ కాలనీవాసుల సహకారంతో నిర్మించారు. ఎన్టీఆర్ కాలనీ వెల్ఫేర్ భవనం కాలనీ వసులందరికి ఒక సమావేశ మందిరంగా, యువతకు రోజు ఒక స్టడీ హాల్ గా ఉపయోగ పడుతుందని కాలనీ వాసులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన భవనాన్ని మంగళవారం గ్రామ పెద్దలు,కాలనీ వాసులు,దాత మారగోని మాసయ్య గౌడ్ తో కలిసి కొంగర విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ అనంగళ్ళ యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ ఫాండాల జంగయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్, నాయకులు రావుల భాషయ్య,దసరమోని రమేష్, గుడ్డిమల్ల చంద్రయ్య,సతిరి ఎల్లేష, మార సురేష్,తలారి కృష్ణ,తలారి శ్రీనువాస్ బుట్టి కృష్ణ,బత్తుల రాజు, వెదిరె సికిందర్ రెడ్డి,రావుల నాగరాజు,వి ఆర్ వన్ అధినేత వేంకటేశ్వర రెడ్డి, తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

## ఎమ్మెల్యే సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు
## యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
## మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిల్లా కంటి శేఖర్ రెడ్డి

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 12):.** యాచారం మండలంలో నిరుద్యోగులకు అండగా ఉంటామని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లా కంటి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో యువతీ, యువకులకు మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ ఆవరణలో ప్రముఖ ఎలక్ట్రానిక్ మాన్ పాక్యరింగ్ కంపెనీల లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ అభివృద్ధికై కృషి చేస్తుందని తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 100 మంది యువతీ యువకులు పాల్గొన్నట్టు తెలిపారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నేతలు చొరవ తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాసెస్ మేనేజర్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల



సుధాకర్, వైసీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, పొలమూరు రామకృష్ణ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, షాహిద్, తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మలమూత్రవిసర్జన చేస్తే
## రూ.500/- జరిమానా విధించబడుతుంది



**చండూర్ నవంబర్ 12 (శాసనసభ న్యూస్):** చండూరు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి స్వచ్ఛ్ సర్వేక్షన్ - 2024 లో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో ఎవరు కూడా మలమూత్రవిసర్జన చేయకూడదు. మున్సిపల్ ఆఫీస్ వెనుక, ఆర్.టి.సి.బస్ స్టాండ్ లో పబ్లిక్ టాయిలెట్స్ అందుబాటులో ఉన్నవి. కావున బహిరంగ ప్రదేశాలలో మలమూత్రవిసర్జన చేసినచో రూ. 500/- లు జరిమానా విధించడం జరుగుతుంది.

## పాఠశాలలకు దాతల సహకారం అభినందనీయం





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి ఎలిమినేడు పాఠశాలకు దాతల సహకారం మరువలేనిదని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎలిమినేడు మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఎలిమినేడు గ్రామానికి చెందిన దాత పొగాకు దినేష్ సహాయంతో విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు దాతల సహకారం మరువలేనిదన్నారు. గతంలో విద్యార్థులకు అనేక సందర్భాలలో సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్, రమణ మాట్లాడుతూ విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేసినందుకు దినేష్ కుమార్ బిక్షపతిని అభినందించారు. కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాస్ రాజు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయానికి 30 స్ట్రీట్ లైట్లు విరాళం





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 1 వరకు జరిగే శ్రీశ్రీశ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి ఉత్సవాలు బుగ్గ జాతర సందర్భంగా కోహెడ రమాదేవి మెమోరియల్ ట్రస్ట్, స్ట్రీట్ కాస్ హైదరాబాద్ కు సంబంధించిన సామల సిరివర్ధన్ రెడ్డి, సామల శుశ్రుత రెడ్డి బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయానికి 30 స్ట్రీట్ లైట్లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆరుట్ల గ్రామ పంచాయతీ దేవాలయ కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, మంకాల దాసు, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, కావలి బుగ్గరాములు, మార సురేష్, అంతటి రాజు గౌడ్, వెదిరే రమణారెడ్డి, ఎన్నిదుల సురేష్, మానిపాటి వెంకటేష్, బుట్టి కృష్ణ, శిశుపాల్ రెడ్డి, ఎండి అశ్రఫ్, గుడ్డిమల్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ను భరత్ రెడ్డి, వెదిరే సికిందర్ రెడ్డి, రావుల రాఘవ, దాసరమోని అశోక్, రావుల నాగరాజు, విశ్వనాథ్ చారి, ఆడెపు మధు, పొలామోని నరేష్, వికాస్ చారి, రావుల వంశీ, గ్రామపంచాయతీ కారోబార్ శంకరయ్య, ఎలక్ట్రీషియన్ శ్రీను, ప్రజాగలం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.ఎస్.ఎల్.టైర్-2 హాల్ టికెట్లు విడుదల

**చండూర్ నవంబర్ 12 (శాసనసభ న్యూస్) :** కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ టైర్-2 పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను ఎస్.ఎస్.సి విడుదల చేసింది అభ్యర్థులు హెచ్.టి.టి.పి.ఎస్://ఎస్.ఎస్.సి.గౌవర్నమెంట్.ఇన్ వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు. 3,712 గ్రూప్-సి ఉద్యోగాల (లోయర్ డివిజన్ క్లర్క్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్) కు ఈ నెల 18న రెండు సెషన్ల లో ఆన్లైన్ పరీక్ష జరగనుంది.

## కూలీల ఆటో బోల్తా ఎనిమిది కూలీలకు గాయాలు





**దేవరకొండ నవంబర్ 12 శాసనసభ న్యూస్ ప్రతినిధి :-** నేరేడుగొమ్ము మండలం కచరాజుపల్లి పుష్కర ఘాట్ వద్ద కూలీలతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది, మాచర్ల మండలం రాయవరం గ్రామనికి చెందిన పది మంది కూలీలు పొగిళ్ల గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో ఆటో బ్రేకులు పేయిల్ కావడంతో పల్టీ కొట్టింది అని స్థానికులు తెలిపారు, ప్రమాదం లో ఎనిమిది మంది కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి అందులో ఇద్దరు మహిళా కూలీల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**చండూర్ నవంబర్ 12 (శాసనసభ న్యూస్):** ఘట్టుపాల్ నివాస వాస్తవ్యులు చండూర్ మండలం తాజా మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) అవ్వారి గీత శ్రీనివాస్ లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా పాల్గొని ఘట్టుపాల్ గ్రామ పంచాయితీ సెక్రటరీ కి పూర్తి వివరాలు అందజేయడం జరిగింది.





## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా పల్లె మధుకృష్ణ ఎంపిక

- **నవంబర్ 10,11 తేదీలలో వలిగొండ పట్టణంలో నిర్వహించిన డివైఎఫ్ఐ ద్వితీయ జిల్లా మహాసభలు ముగింపు**
- **జిల్లా అధ్యక్షులుగా పల్లె మధుకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.**



**చండూర్ నవంబర్ 12 శాసనసభ న్యూస్):** ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కోసం మహాసభలలో కార్యచరణ రూపొందించామని అన్నారు. జిల్లాలో డివైఎఫ్ఐ యువజన ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కార్యచరణ రూపొందించమని అన్నారు. జిల్లాలో స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేపడతామని అన్నారు. విద్యార్థి యువజన సమస్యలపై సుదీర్ఘకాలంగా ఉద్యమాలలో పాల్గొన్నానని ఆ యొక్క కృషిని యువజన సంఘం గుర్తించిందని అన్నారు. యువజన సమస్యలపై అలు పెరగని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## గురునానక్ విద్యాసంస్థల్లో టీఈడిఎక్స్ అంశంపై జాతీయ సదస్సు







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 :** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలు, గురు నానక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా టిఈడిఎక్స్ జిఎన్ఐ అనే అంశం పై జాతీయ స్థాయి సదస్సును నిర్వహించడం జరిగింది. టి ఈ డి ఎక్స్ అంటే టెక్నాలజీ, ఎంటర్టైన్మెంట్, డిజైన్, ఆన్లైన్ హాఫ్ లైన్లలో మాధ్యమాల జరిగే సదస్సులు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం సమాజంలోని వివిధ రంగాల చెందిన ప్రముఖ వ్యక్తులను పరిచయం చేయడానికి వారితో నిర్దిష్ట అంశాలపై వారి అభిప్రాయాలను పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి ఒక వేదికగ మరియు ఇతర కాన్ఫరెన్ల మాదిరిగానే స్థానిక ఈవెంట్లను హోస్ట్ చేయడానికి వ్యక్తులు, సంస్థలు మరియు సంఘాలను అనుమతించే ప్రోగ్రామ్. ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యాలను కలిగి ఉన్న విద్యార్థులు వారి పరిజ్ఞానాన్ని నూతన ఆవిష్కరణల ద్వారా నిరూపించుకుంటూ వివిధ రంగాలలో నిష్ణాతులైన అనుభవంతులైన ప్రముఖ వ్యక్తుల సమక్షంలో తమ ప్రతిభను నిరూపించుకొనే అద్భుత అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందని నిర్వాహకులు చెప్పడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. కె. జ్యోతిర్మయి, సీనియర్ న్యూరో సైకియాట్రిస్ట్ ,అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది, ఎం ఆర్ సి పి స్విచ్ (యూకే), ఇండియా టుడే ద్వారా ప్రతిష్టాత్మకమైన "టాప్ డాక్టర్స్ సౌత్ ఇండియా" గౌరవంతో సహా పలు అవార్డులను కలిగి ఉంది.ఆదిత్య కూచిబొట్ల, వైస్ ప్రెసిడెంట్, బెర్కాడియా డా. జోసన్ రంజిత్,సిజే రచయిత కవి తమిళం ఆంగ్లంలో సాహిత్య రచనలకు ప్రసిద్ధి చెందిన డా. రంజిత్ బహుళ గౌరవ డాక్టరేట్లను కలిగి ఉన్నారు. అంతర్జాతీయ కలాం గోల్డెన్ అవార్డు పొందారు. ఇషితా సలూజా, ఇమేజ్ కన్సల్టెంట్, ఫౌండర్, సోషల్ మీడియాలో 1.4 మిలియన్లకు పైగా ఫాలోయింగ్తో మంచి గుర్తింపు పొందిన మహిళ. సాహిల్ నాయర్, హెచ్ ఆర్ సీనియర్ అసోసియేట్ డైరెక్టర్, డా. మోహిత్ రామ్సింఘాని, చీఫ్ ఆఫ్ సేల్స్ మరియు హెడ్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్, రన్వాల్ "2022లో టాప్ 10 చీఫ్ సేల్స్ ఆఫీసర్స్" వంటి విజయాలు సాధించిన మహిళ. మహమ్మద్ వాండర్వైడెన్, చైర్మన్, రీమ్ ఫౌండేషన్ , సౌదీ అరేబియా, తన ఫౌండేషన్ ద్వారా ఏ వన్-ఆధారిత స్థిరమైన ఆవిష్కరణలు యువత సాధికారతపై దృష్టి సారిస్తున్నయువ సాంకేతిక ప్రజ్ఞాశీలి. అపేక్ష గుప్త, లాజిస్టిక్స్ అకాడెమీషియన్, ఎస్ సి ఎం రీసెర్చ్ స్కాలర్. మనీషా చోప్రా, పోషకాహారం మరియు ఫిట్నెస్ నిపుణురాలు. కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్మ, గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయిని లు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శిస్తూ నూతన ఆవిష్కరణల మీద దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచిస్తూ తమ అమూల్య సమయాన్ని కేటాయించి విచ్చేసిన అతిథులకు వారు ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో కన్వీనర్, డైరెక్టర్ కార్పొరేట్ రిలేషన్స్ వినయ్ చోప్రా, ప్లేసెమెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది, విద్యార్థులు, ఇతర విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలు

**- పైనిర్ షోటకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**ఇబ్రహీంపట్నం ఇంజిపూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలు.**




**చండూరు నవంబర్ 11 (శాసనసభ న్యూస్ ):** చండూర్ మండలంలోని గాంధీ, గీతా, కృష్ణవేణి పాఠశాల నుండి పాల్గొన్న 17 మంది విద్యార్థులు. ఆదివారం నిర్వహించిన పోటీలల్లో పథకాలు సాధించిన విద్యార్థులు. మాస్టర్ కారింగు రవిని అభినందించిన నిర్వాహకులు. **గోల్డ్ మెడల్:** కారింగు అభిరామ్ సంగెపు హర్ష,సంకోజు మణిదీప్. **సిల్వర్ మెడల్:** కారింగు మోక్షలక్ష్మి,సంగెపు గాయిత్రి,జే. ఓం సంగెపు జాశ్వంత్,కావలి శశాంక్, ఐతరాజు జాశ్వంత్,సంగెపు చందు. **బ్రాంజ్ మెడల్:** సంగెపు అభిరామ్, కారింగు అనురూప్,సంకోజు సాయి ప్రణయ్,ఇరిగి బానుతేజ, బుచ్చాలా దినేష్,సంగెపు బద్రేష్,బొమ్మకంటి రేవంత్. విద్యార్థులను, మాస్టర్ ను



అభినందిస్తున్న రాపోలు సుదర్శన్, జపాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్.